# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY — సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 289 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 1 జూలై 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 289 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 01 JULY 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అంబటి... ఇది నీ సబ్జెక్ట్ కాదు

- పోలవరం గురించి చంద్రబాబుకు కూడా అర్థం కాలేదన్నమాట అంటూ అంబటి వ్యంగ్యం
- నీకు టీఎంసీ అంటే ఏంటో తెలుసా అంటూ అచ్చెన్నాయుడు ఫైర్
- అన్నింట్లో దూరి అభాసుపాలవ్వకు అంటూ హితవు
- నీకు తెలిసిన విద్యలు వేరే ఉన్నాయంటూ వ్యంగ్యం



పెన్ పవర్ డెస్క్: పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబు కూడా అర్థం కాలేదన్నమాట అంటూ వైసీపీ నేత, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. అంబటి... నీకూ చంద్రబాబు గారికి పోలికా? అంటూ మండిపడ్డారు. "అసలు నీకు టీఎంసీ అంటే ఏంటో తెలుసా?

వివరాలు 2లో..

## వైఎస్ జగన్ కు బలమైన నినాదం చిక్కిందిగా...
# చంద్రబాబుకు చుక్కలు చూపిస్తారా?




పెన్ పవర్ టీమ్ (ప్రణయ్) జూన్ 30: వైఎస్ జగన్ ఓటమి బాధ నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. ఆయన బెంగళూరులోని తన ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నారు. అయితే ఓటమిని పక్కన పెట్టి పార్టీని గాడిలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. మామూలుగా అయితే కార్యకర్తలను పరామర్శించడం పేరుతో ఆయన యాత్ర కూడాచేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తనకు పదకొండు స్థానాలు మాత్రమే వచ్చినా నలభై శాతం ఓట్లు రావడంతో ప్రజలు ఎక్కువ శాతం మంది తన వైపు చూశారని చెప్పుకోవడానికి వీలు కలిగింది. మూడు పార్టీలు కలిస్తే 56 శాతం ఓట్లు వస్తే, ఒంటరిగా పోటీ చేసి నలభై శాతం ఓట్లు తెచ్చుకోవడం ఆషామాషీ కాదని ఇప్పటికే వైసీపీ నేతలు ప్రచారాన్ని సోషల్ మీడియాలో ప్రారంభించారు.ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ... అయితే తాజాగా జరుగుతున్న ఘటనలు జగన్ కు అందివచ్చేటట్లే కనిపిస్తున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పెట్టిన ఫిట్టింగ్ ఇప్పుడు జగన్ కు లాభం చేకూర్చేలా మారింది. బీహార్ అసెంబ్లీలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ కుమార్ తీర్మానం చేశారు. బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని జేడీయూ తీర్మానం చేసింది. తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదంటే ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇచ్చేలా డిమాండ్ చేయాలని జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించింది. కాగా, జేడీయూ ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉంది. దీన్ని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్ సాధనకు కృషి చేయాలని భావిస్తోంది. జేడీయూ తీర్మానంతో.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఇటు జేడీయూ, అటు టీడీపీ మద్దతు కీలకం. జగన్ చెప్పింది కూడా అదే. 2019 ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఢిల్లీకి వెళ్లిన జగన్ తాము శాసించే స్థాయిలో బీజేపీకి సీట్లు వచ్చినప్పుడే ప్రత్యేక హోదా సాధ్యమని చెప్పారు. 2019 లో బీజేపీకి సొంత బలం ఉండటంతో అది సాధ్యం కాదని నాడే కుండబద్దలు కొట్టారు. అయితే ఇప్పుడు శాసించే స్థాయిలో ఉన్న చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకు రావడానికి ఎందుకు ప్రయత్నం చేయరని జగన్ జనంలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే మద్దతు ఉపసంహరించాలని, తాము కూడా మద్దతు ఇవ్వమని చెబుతామని, అప్పుడు ప్రత్యేక హోదా వస్తుందని మెలిక పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే వీలయినంత త్వరలోనే ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. చంద్రబాబు మాత్రం... ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇది నిజంగా ఇరకాటంలోకి నెట్టేదే. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అందరూ అంగీకరిస్తారు. చంద్రబాబు కూడా2019 ఎన్నికలకు ముందు ధర్మపోరాటం పేరుతో ఇదే రకమైన డిమాండ్ తో దీక్షలు చేశారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జగన్ కు ఒక ఊతమిచ్చినట్లయింది. బీహార్ కోరితే మనమెందుకు అడగమంటూ జగన్ జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇందుకోసం రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించుకుంటున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థికపరిస్థితి, చేసిన వాగ్దానాల అమలుతో వాటిని సుసాధ్యంచేయడానికి నిధులు తెచ్చుకోవడం, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపైనే ఫోకస్ పెట్టారు. మరి ఇవన్నీ వదిలేసి చంద్రబాబు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తారని భావించలేం. దీంతో జనంలోకి వెళ్లడానికి జగన్ కు మంచి పాయింట్ అయితే దొరికింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## జైలు నుంచి విడుదలయ్యానో లేదో.. అప్పుడే బీజేపీ కుట్ర చేస్తుంది



పెన్ పవర్ డెస్క్ : జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్ బీజేపీ నేతలపై ఫైర్ అయ్యారు. జైలు నుంచి విడుదలయ్యానో లేదో.. అప్పుడే తనపై మళ్లీ బీజేపీ బడా నేతలు కుట్రలు చేస్తున్నారని అన్నారు. భూకుంభకోణం కేసులో జార?ండ్ హైకోర్టు హేమంత్ సోరేన్ కు శుక్రవారం (జూన్ 28) బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పై విడుదలైన అనంతరం

వివరాలు 2లో..

## పోలవరం గురించి బాబు గారికి కూడా అర్థం కాలేదన్నమాట!



పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ఇటీవల శ్వేత పత్రం విడుదల చేసినప్పటి నుంచి, మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాం బాబు ఎదురుదాడి చేస్తున్నా రు.

వివరాలు 2లో..

## వాలంటీర్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది



- ఏపీలో రేపు పెన్షన్ల పంపిణీ
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి పెన్షన్ల అందజేత
- పెంపుతో కలిపి రేపు రూ.7 వేల పెన్షన్ అందించనున్న చంద్రబాబు సర్కారు

పెన్ పవర్ డెస్క్ : జులై 1 కాగా, పెంచిన పెన్షన్ల పంపిణీకి ఏపీ సర్కారు సన్నద్ధమవుతోం ది. ఏప్రిల్ నుంచి పెంచిన మేర రూ.3 వేలు, నెలవారీ పెన్షన్ రూ.4 వేలు కలిపి రేపు లబ్ధిదారులకు రూ.7 వేలు అందించనున్నారు.

వివరాలు 2లో..




## ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు

- ఎన్నికల ముందు 6,100 టీచర్ పోస్టులతో వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్
- ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన
- పాత నోటిఫికేషన్ రద్దు చేసిన చంద్రబాబు ప్రభుత్వం
- నేడు జీవో విడుదల

పెన్ పవర్ డెస్క్ : ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆ నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం నేడు జీవో జారీ చేసింది. నాడు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లో 6,100 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఆ నోటిఫికేషన్ ఫిబ్రవరి నెలలో వచ్చింది. అయితే, నిరుద్యోగులను మభ్యపెట్టేందుకే హడావుడిగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారంటూ వైసీపీ ప్రభుత్వంపై నాడు విపక్షాలు ఎదురుదాడికి దిగాయి. అంతేకాదు, తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని ఎన్నికల హామీ ఇచ్చాయి. ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

## గత 20 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బాధగా ఉంది



- వైసీపీ కార్యాలయాలు నిబంధనలకు లోబడే నిర్మిస్తున్నామన్న బొత్స
- తమ కార్యాలయాల్లోకి అధికార పార్టీ నేతలు చొరబడుతున్నారని ఆగ్రహం
- వర్సిటీ వీసీలపైనా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

## పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు

- పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అమెరికా నిపుణులు
- ఆదివారం ఉదయం ప్రాజెక్టు సందర్శన
- ప్రాజెక్టు డిజైన్ తో పాటు ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం, గైడ్ బండ్‌ల పరిశీలన



వివరాలు 2లో..

## ఉచిత బస్సు ప్రయాణంపై త్వరలోనే మహిళలకు తీపి కబురు చెబుతాం



- మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అంటూ ఎన్నికల హామీ
- విశాఖ నుంచే ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభిస్తామన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- కర్ణాటక, తెలంగాణల్లో పథకం అమలు తీరును పరిశీలిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్ : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీపై త్వరలోనే తీపి కబురు చెబుతామని ఏపీ రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని విశాఖ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయెద్దు

పెన్ పవర్ డెస్క్ : నిరుద్యోగుల అండతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుద్యోగులకు న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని సూచించారు. హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగుల మహా ధర్నా కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వివరాలు 2లో..




## గ్రామ స్థాయి నుంచి ఉప రాష్ట్రపతి వరకు.. వెంకయ్య నాయుడు జీవిత ప్రస్థానం అద్వితీయం

- ఆయన వాగ్ధాటి అమోఘమని కొనియాడిన ప్రధాని
- వెంకయ్యనాయుడిపై మూడు పుస్తకాలను వర్చువల్ గా ఆవిష్కరించిన మోదీ
- గచ్చిబౌలిలోని కన్వెన్షన్ సెంటర్ లో కార్యక్రమం
- వర్చువల్ గా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్ : గ్రామ స్థాయి నుంచి ఉప రాష్ట్రపతిగా ఎదిగిన గొప్ప వ్యక్తి వెంకయ్య నాయుడు అని, ఆయన జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఆయనపై రూపొందించిన మూడు పుస్తకాలను మోదీ వర్చువల్ గా ఆవిష్కరించారు. ఆదివారం గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్ లో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ

## కొండగట్టులో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందన

### తెలంగాణలో జనసేన క్రియాశీలకంగా ఉంటుందన్న పవన్ కల్యాణ్

### బీజేపీతో కలిసి కొనసాగుతామని వెల్లడి

### జనసేన ప్రతిపాదన గురించి బీజేపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్న బండి సంజయ్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిన్న తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యాయి. తెలంగాణలోనూ జనసేన క్రియాశీలకంగా ఉంటుందని, తెలంగాణలోనూ తాము బీజేపీతో కలిసి కొనసాగుతామని పవన్ చెప్పారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. "పవన్ కల్యాణ్ జనసేన పార్టీ అధ్యక్షుడిగా తన ఆలోచనను ప్రకటించారు. ఆయన ఆలోచన మంచిదే కావొచ్చు. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారు, మా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు. జనసేన వాళ్లే ముందుగా ప్రతిపాదన తీసుకువచ్చారు కాబట్టి... దానిపై మా రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు, పార్టీలో అందరూ కూర్చుని చర్చిస్తాం. ప్రజల అభిప్రాయం, కార్యకర్తల అభిప్రాయం, నాయకుల అభిప్రాయం సేకరించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తాం. అంతేతప్ప, ఎవరికి వారుగా పొత్తుపై నిర్ణయం తీసుకోలేం... మాది అలాంటి పార్టీ కాదు. జనసేన పార్టీ ప్రతిపాదను బీజేపీ నాయకత్వం చూసుకుంటుంది" అని బండి సంజయ్ వివరించారు.తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జనసేన పొత్తు పెట్టుకుని పోటీ చేసిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేన 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా, డిపాజిట్లు గల్లంతయ్యాయి.

## తెలంగాణ ఏర్పాటులో డీఎస్‌ది కీలక పాత్ర ఉంది : వివేక్ వెంకటస్వామి



డీఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటుని అన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. డీఎస్ తాను కలిసి యూత్ కాంగ్రెస్ లో పని చేశామని గుర్తు చేశారు. తమ ఇరు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన డీఎస్ అంత్యక్రియల్లో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

డీఎస్ కు సీయం కావాలన్న ఆశ ఉండేదని అర్వింద్ కు కేంద్ర మంత్రి పదవి రావాలని ఆశించారు తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో డీఎస్ ది కీలక పాత్ర అని చెప్పారు. మేడం సోనియాను ఒప్పించింది డిఎస్ అని గుర్తు చేశారు. పీసీసీ అధ్యక్షునిగా 2 సార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారని తెలిపారు. డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు వివేక్ వెంకటస్వామి.

## వాటర్‌ఫాల్స్‌లో ఒకే ఫ్యామిలీకి చెందిన ఐదుగురు గల్లంతు



పూణేలోని లోనావాలా ప్రాంతంలోని భూషి డ్యామ్ బ్యాక్ వాటర్ సమీపంలోని వాటర్ ఫాల్స్ లో ఆదివారం ఐదుగురు గల్లంతు అయ్యారు. వారిలో ఒక మహిళ,నలుగురు పిల్లలు ఉన్నారు. వారంతా ఒకే ఫ్యామిలీకి చెందినవారు. విహరయాత్రకు వెళ్లిన వీరు ఈరోజు మధ్యాహ్నం 3గంటలకు జలపాతంలో జారిపడ్డారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాటర్ ఫాల్స్ లో గల్లంతు అయ్యారని లోనావాలా పోలీస్ స్టేషన్ అధికారి తెలిపారు.

పోలీసులు, సెర్చ్ అండ్ రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు చేపట్టారు. ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. మిగిలిన వారి కోసం ఇంకా గాలింపు చర్యలు జరుగుతున్నాయి. భూషి డ్యామ్ లోనావాలాలోని ఒక ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం. దీనిని ఏడాది పొడవునా చాలా మంది పర్యాటకులు సందర్శిస్తారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎక్కువ. భారీ వర్షాల సమయంలో డ్యామ్ పొంగి ప్రవహిస్తుంది.

# గత 20 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బాధగా ఉంది

**పెన్ పవర్ డెస్క్ :** ఏపీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నేడు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గత 20 రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బాధగా ఉందన్నారు. తమ పార్టీ కార్యాలయాల్లోకి అధికార పార్టీ నేతలు చొరబడుతున్నారని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోలేదని అన్నారు. నిబంధనలకు లోబడే తమ పార్టీ కార్యాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయని బొత్స స్పష్టం చేశారు. విపక్ష వైసీపీ కార్యాలయానికి వెళ్లి అధికార పార్టీ ఎమ్మెల్యే పరిశీలించడం ఏంటని మండిపడ్డారు. కావాలనుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పరిశీలించుకోండి అని వ్యాఖ్యానించారు.

యూనివర్సిటీల్లో వీసీలపైనా దౌర్జన్యాలు జరుగుతున్నాయని వెల్లడించారు. యూనివర్సిటీల్లో వీసీలను నామినేట్ చేయడం అనేది ఒక విధానం అని, ఒకవేళ ఆ వీసీ పద్ధతి నచ్చకపోతే నోటీసులు ఇవ్వొచ్చని బొత్స అభిప్రాయపడ్డారు. కానీ వీసీ చాంబర్లలోకి వెళ్లి బెదిరించడం, వారిని బలవంతంగా తొలగించడం సరికాదని అన్నారు. ఇక విద్యాశాఖలో తనపై వచ్చిన ఆరోపణలు పట్ల స్పందించాల్సిన అవసరం లేదని, ఫైళ్లన్నీ వాళ్ల వద్దే ఉన్నాయని, పరిశీలించుకోవచ్చని

బొత్స పేర్కొన్నారు. అదే సమయంలో, కొందరు రిటైర్డ్ ఉన్నతాధికారులు నాటి జగన్ ప్రభుత్వం గురించి ఇప్పుడు బయటికి వచ్చి మాట్లాడుతుండడంపై కూడా బొత్స స్పందించారు. కొందరు రిటైర్డ్ అధికారులు అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడకుండా, అధికారం పోయాక మాట్లాడుతుంటారని, ఇది ఎంతవరకు సబబు? అని బొత్స ప్రశ్నించారు.

### గ్రామ స్థాయి నుంచి ఉప రాష్ట్రపతి వరకు..

## వెంకయ్య నాయుడు జీవిత ప్రస్థానం అద్వితీయం

- మొదటి పేజీ తరువాయి

వర్చువల్ గా పాల్గొన్నారు. 'సేవలో వెంకయ్యనాయుడు జీవితం', '13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు లక్ష్యం, సందేశం', 'మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం' అనే పుస్తకాలను మోదీ విడుదల చేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఈ పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని, మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. వెంకయ్య నాయుడుతో తాను సుదీర్ఘకాలం కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని మోదీ చెప్పారు. వేలాది కార్యకర్తలు ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నారని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి 17 నెలల పాటు జైలులో ఉన్నారని గుర్తుచేశారు. స్వచ్ఛభారత్, అమృత్ యోజన వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి కేంద్ర మంత్రిగా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖలో ఆయన తనదైన ముద్ర వేశారని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు తొలుత రాజ్యసభకే వెళ్లిందని, అప్పుడు చైర్మన్ గా ఉన్న వెంకయ్య నాయుడు సభను సజావుగా నడిపించి బిల్లు ఆమోదం పొందడానికి కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఆయన వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరని చెప్పారు. ఆయన దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండి మార్గనిర్దేశం చేయాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

**కేంద్రం మాతృభాషలను ప్రోత్సహించడం గొప్ప విషయం: వెంకయ్యనాయుడు**

కేంద్ర ప్రభుత్వం మాతృభాషలను ప్రోత్సహించడం గొప్ప విషయమని వెంకయ్య నాయుడు చెప్పారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదన్నారు. అయితే, మాతృభాష, సోదర భాష తర్వాతే ఇతర భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ.. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ నినాదంతో ప్రధాని మోదీ ముందుకెళ్తున్నారని తెలిపారు. చట్ట సభలకు ఎన్నికైన నేతలు హుందాగా వ్యవహరించాలని, పార్టీ మారడం తప్పు కాదు.. కానీ పార్టీ ద్వారా పొందిన పదవులను త్యజించాకే మరో పార్టీలోకి వెళ్లాలని సూచించారు. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడానికి ప్రయత్నించాలని కోరారు. కులం, డబ్బు కాకుండా గుణం చూసి నాయకులకు ఓటు వేయాలని వెంకయ్య నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు.

## జైలు నుంచి విడుదలయ్యానో లేదో.. అప్పుడే బీజేపీ కుట్ర చేస్తుంది

- మొదటి పేజీ తరువాయి

జరగిన ర్యాలీ హేమంత్ సోరేన్ బీజేపీ నేతలపై ఆగ్రహం మండిపడ్డారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన సంతాల్ తిరుగుబాటులా.. భూస్వామ్య శక్తులను తరిమికొట్టేందుకు తాను తిరుగుబాటుకు సిద్ధమయ్యానని.. తన న్యాయ పోరాటాన్ని మరుగు పర్చేందుకే అరెస్ట్ కుట్రలు చేశారని అన్నారు. ఇది బీజేపీ వ్యూహంలో ఒక భాగమని అన్నారు. 1855 జూన్ 30 న బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. ఇది మనకు శుభదినం.. మనందరికి ఆచరణీయమైన రోజు అని హేమంత్ సోరేన్ అన్నారు. "నన్ను తప్పుడు కేసులో ఇరికించారు. కేంద్రం తనకు వ్యతిరేకంగా గొంతు పెంచేవారిని దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తుందని" హేమంత్ సోరేన్ అన్నారు. శుక్రవారం (జూన్ 28) రాంచీలోని బిర్సా ముండా సెంట్రల్ జైలు నుంచి హేమంత్ సోరేన్ విడుదలయ్యారు. ఆయన భార్య కల్పనా సోరేన్, జేఎంఎం ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాండే ఆయను స్వాగతం పలికారు. జార?ండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోంగోన్ ముఖోపాధ్యాయ బెయిల్ మంజూరు చేస్తూ.. ప్రాథమికంగా హేమంత్ సోరేన్ ఈ నేరంలో దోషి కాదని.. బెయిల్ పై ఉన్నపుడు అతను నేరం చేసే అవకాశం లేదని ఉత్తర్వుల్లోవెల్లడించారు.

## వాలంటీర్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది

- మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన పెన్షన్లు అందుకో నున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. దీనిపై ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్లు అందజేస్తామని స్పష్టం చేశారు. పెన్షన్ రూ.1000 పెంచేందుకు వైసీపీకి ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. ఇక, వాలంటీర్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. కాగా, ఏపీలో తొలి రోజే వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికార యంత్రాంగం ఆ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో, ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ల పంపిణీ జరగాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందించాలని స్పష్టం చేశారు. అటు, తాడేపల్లి మండలం పెనుమాకలో సీఎం చంద్రబాబు రేపు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేయనున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయెద్దు

- మొదటి పేజీ తరువాయి

నిరుద్యోగులను విస్మరించిందనే కారణంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు ప్రారంభమైనా వాటిలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి 11 వేల పోస్టులకు బదులుగా, 25 వేల పోస్టులతో మెగా డిఎస్సి ప్రకటించాలన్నారు. అలాగే డిఎస్సి ఎగ్జామ్ ను రెండు నెలల పాటు వాయిదా వేసి, నిరుద్యోగులకు ప్రిపేర్ అయ్యేందుకు సమయం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ప్రభుత్వం అని చెప్పుకొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి డిమాండ్లను పరిష్కరించి తన చిత్తశుద్ధి చాటాలని ఆర్ కృష్ణయ్య హితవు పలికారు.

### పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన

## అంతర్జాతీయ నిపుణులు

**పెన్ పవర్ డెస్క్ :** వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై చంద్రబాబు సర్కారు అంతర్జాతీయ నిపుణులతో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా అమెరికా, కెనడాల నుంచి వచ్చిన జలవనరుల నిపుణులు నలుగురు ఆదివారం ఉదయం ప్రాజెక్టు వద్దకు చేరుకుని, పరిసరాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇందులో అమెరికాకు చెందిన డేవిడ్ పి పాల్, గెయిన్ ఫ్రాంకో డి సిక్కో, కెనడాకు చెందిన రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఉన్నారు. జులై 3 వరకు జరగనున్న ఈ టూర్ లో భాగంగా డయాఫ్రం వాల్, రెండు కాఫర్ డ్యాంలు, గైడ్ బండ్‌లను పరిశీలించి, ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇప్పటి వరకు జరిగిన నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయనున్నారు. తర్వాత పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థలతో కలిసి సమీక్ష జరుపుతారు.

## ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు

- మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చింది. ఇటీవలే 16,347 పోస్టులతో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, వైసీపీ ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్ర విద్యాశాఖ రద్దు చేసింది.

## ఉచిత బస్సు ప్రయాణంపై త్వరలోనే మహిళలకు తీపి కబురు చెబుతాం

- మొదటి పేజీ తరువాయి

హామీని తప్పకుండా నెరవేర్చుతామని వివరించారు. ప్రస్తుతం ఈ పథకం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమల్లో ఉందని, ఆ రెండు రాష్ట్రాల్లో పథకం అమలు తీరును నిశితంగా పరిశీలించి, ఏపీలో విధివిధానాలు ప్రకటిస్తామని రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయలేదని, ఎవరికీ ఇబ్బంది కలగని రీతిలో ఆర్టీసీని ప్రక్షాళన చేస్తామని చెప్పారు. జగన్ పాలనలో మంత్రులు గంగిరెద్దుల్లా తలలు ఊపడం తప్పించి ఏంచేయలేదని, కానీ కూటమి మంత్రులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని వెల్లడించారు.

## పోలవరం గురించి బాబు గారికి కూడా అర్థం కాలేదన్నమాట!

- మొదటి పేజీ తరువాయి

తాజాగా సోషల్ మీడి యాలో అంబటి ఓ పోస్టు పెట్టారు. కాఫర్ డ్యామ్ లు లేకుండానే ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న బాబు గారికి ప్రాజెక్టు ఇంకా అర్థం కాలేదన్న మాట? అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. అందుకే చెప్పాను... పోలవరం క్లిష్టమైన ప్రాజెక్టు అని... అర్థం కావడం కష్టం అని! అంటూ అంబటి ట్వీట్ చేశారు. తన ట్వీట్ కు చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ వీడియో క్లిప్పింగ్ ను కూడా అంబటి జతచేశారు.

## అంబటి... ఇది నీ సబ్జెక్ట్ కాదు

- మొదటి పేజీ తరువాయి

కాఫర్ డ్యామ్ ఎందుకు కడతారో తెలుసా? కాఫర్ డ్యామ్ ఉపయోగం తెలుసా? నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు నదీ ప్రవాహాన్ని మళ్లించడానికే కాఫర్ డ్యామ్ కడతారు. నదీ ప్రవాహం మళ్లింపునకు కాఫర్ డ్యామ్ ఒక్కటే పరిష్కారం కాదని, కాఫర్ డ్యామ్ లేకుండా పోలవరం కడతామని కేంద్రం చెప్పిన విషయాన్నే చంద్రబాబు గారు చెప్పారు" అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. "అయినా ఇది నీ సబ్జెక్ట్ కాదు... నీకు తెలిసిన విద్యలు వేరే ఉన్నాయి.. అన్నింట్లో దూరి అభాసుపాలవ్వకు... మళ్లీ సంజన దగ్గరకు వెళ్లి తలంటు పోసుకోవాలి!" అంటూ సెటైర్లు వేశారు.

## బీజేపీ, కేసీఆర్ ఒక్కటే.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే

% బీజేపీ, కేసీఆర్ రెండు ఒక్కటేనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కేసీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మహా సభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మా ట్లాడుతూ.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో ప్రధానమంత్రి మోదీని మించి పోయారని విమర్శించారు. ఎంఎండీఆర్ పేరుతో చట్టం ఏర్పాటు చేసి ఆ గనులను ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఉన్న బొగ్గు గనుల జోలికి వెళ్లమని, కొత్త బొగ్గు గనులను విక్రయించేలా బీజేపీ ఆలోచనలు ఉన్నాయని విమర్శించారు. కిషన్ రెడ్డి మోదీతో మాట్లాడి తెలంగాణలో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉన్న గనులను ప్రభుత్వానికి ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. కేసీఆర్ ఇప్పుడు పోరాటం చేస్తామని చెబుతున్నారని.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని చెప్పారు. జూలై 5 వ తేదీన కోల్డ్ బెల్ట్ ని బంద్ చేసి, కలెక్టరేట్లను ముట్టడిచేస్తామని చెప్పారు కూనంనేని.

# నీకు వయసు పైబడింది... అమెరికా అధ్యక్ష పదవి రేసు నుంచి తప్పుకో: బైడెన్ కు బాల్య స్నేహితుడి సూచన

నవంబరులో అమెరికా అధ్యక్ష ఎన్నికలు

రేసులో బైడెన్, ట్రంప్

గురువారం నాటి డిబేట్ లో పేలవ ప్రసంగం చేసిన బైడెన్

బైడెన్ పరిస్థితి చూశాక ఏడ్చేశానన్న జే పారిని



నీ పరిస్థితి ఏమీ బాగాలేదు అంటూ బైడెన్ ను ఉద్దేశించి బహిరంగ లేఖ అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబరులో జరగనుండగా, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి పోటీ చేస్తున్నారు. అయితే, బైడెన్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆయన ఇక పోటీ చేయకపోవడమే మంచిదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గురువారం నాటి ఓపెన్ డిబేట్ లో బైడెన్ పేలవ ప్రసంగం చూశాక ఈ అభిప్రాయాలకు మరింత బలం చేకూరింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో నిలవడంపై బైడెన్ పునరాలోచించుకోవాలని సన్నిహితులు అంటున్నారు. తాజాగా బైడెన్ బాల్య స్నేహితుడు, ప్రముఖ రచయిత జే పారిని కూడా ఇదే రీతిలో స్పందించారు. పారిని రాసిన బహిరంగ లేఖ సీఎన్ఎన్ ఓపీనియన్ పేజీలో ప్రచురితమైంది.

"అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని, మితవాద భావాలను కలిగి ఉన్నారు. వారిలో నువ్వు కూడా ఉంటావు. కానీ ఇప్పుడు నువ్వు కూడా నాలాగా చాలా ముసలాడివి అయిపోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగా శక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు. మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్టుగా శరీరాలు ఇప్పుడు సహకరించవు. ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతాం. అట్లాంటాలో నువ్వు గురువారం నాడు హాజరైన డిబేట్ చూశాక ఏడుపొచ్చినంత పనైంది. వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బందిపడడం కనిపించింది. వేదికపై నువ్వు తడబడడం, అయోమయంగా చూడడం నాకు స్పష్టంగా అర్థమైంది. నువ్వు ఎప్పటివాడివో... నీలో గట్టిదనం లేదు, పెళుసుబారిపోయావు. నీ పరిస్థితి చూశాక నాకు తెలియకుండానే నేను ఏడ్చేశాను. నీ కోసం, దేశం కోసం కన్నీరుపెట్టాను" అని జే పారిని తన బహిరంగ లేఖలో వివరించారు.

## పొరపాటున పాలస్తీనా సిటీలోకి ఎంటరైన ఇజ్రాయెల్ డ్రైవర్.. కారును తగలబెట్టిన పౌరులు..

పాలస్తీనా సిటీ ఖలందియాలో ఘటన

పౌరుల దాడిలో గాయాలపాలైన డ్రైవర్

కాపాడి ఆసుపత్రిలో చేర్పించిన సైనికులు



ఇజ్రాయెల్ పౌరుడు ఒకరు పొరపాటున తన కారుతో పాలస్తీనా భూభాగంలోకి ప్రవేశించాడు.. ఇది గమనించిన స్థానికులు ఆ కారుపై రాళ్ల దాడి చేశారు. ఆపై డ్రైవర్ ను చితకబాది కారును తగలబెట్టారు. పాలస్తీనా టౌన్ ఖలందియాలో చోటుచేసుకుందీ ఘటన. వెస్ట్ బ్యాంక్ లోని జెరూసలెం, రామల్లాహ్ మధ్య ఖలందియా టౌన్ ఉంది. ఇటీవల ఇజ్రాయెల్ పౌరుడు ఒకరు తన కారుతో పొరపాటున ఈ టౌన్ లోకి ఎంటరయ్యాడు. గాజాపై దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ పై కోపంతో మండిపడుతున్న పాలస్తీనా పౌరులు.. తమ కోపాన్నంతా ఈ కారు డ్రైవర్ పై చూపించారు. కారుపైకి రాళ్లు విసురుతూ వెంటపడ్డారు. ఇది చూసి భయాందోళనతో పారిపోయేందుకు ఇజ్రాయెల్ పౌరుడు ప్రయత్నించాడు. అయితే, రోడ్డుపై వెళుతున్న మరో కారు దారివ్వకుండా అడ్డుకోవడం వీడియోలో కనిపించింది. మిలటరీ చెక్ పోస్ట్ దగ్గర్లో ఓ డివైడర్ ను ఢీ కొట్టి కారు ఆగింది. దీంతో అక్కడికి చేరుకున్న పాలస్తీనా పౌరులు.. డ్రైవర్ ను బయటకు లాగి చితకబాదారు. కారుకు నిప్పంటించారు. మంటల్లో తగలబడుతున్న కారు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పాలస్తీనా పౌరుల దాడిలో గాయపడ్డ ఇజ్రాయెల్ యువకుడిని సైనికులు కాపాడి జెరూసలెంలోని ఆసుపత్రికి తరలించారు.

## కొండగట్టుకు చేరుకున్న అయోధ్య రాముడి బాణం

రామయ్యకు నిజామాబాద్ భక్తుడి కానుక

దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాల దర్శనం

అంజన్న సన్నిధిలో రామ బాణానికి ప్రత్యేక పూజలు



అయోధ్య బాల రాముడి కోసం బంగారం, వెండి మిశ్రమాలతో ప్రత్యేకంగా తయారు చేసిన బాణం ప్రస్తుతం కొండగట్టుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆలయాలకు ఈ బాణాన్ని తీసుకెళుతూ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంజన్న సన్నిధికి చేరింది. నిజామాబాద్‌కు చెందిన శ్రీనివాస శర్మ అనే భక్తుడు బాల రాముడి కోసం ఈ బాణాన్ని తయారు చేయించాడు. ఈ బాణాన్ని దేశంలోని ప్రముఖ ఆలయాలను సందర్శింపజేసి చివరగా అయోధ్యకు తీసుకువెళ్లి బాలరాముడికి సమర్పిస్తామని శ్రీనివాస్ శర్మ తెలిపాడు. ప్రస్తుతం ఈ బాణానికి కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసినట్లు వివరించాడు. ఈ కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, ప్రధాన అర్చకుడు జితేంద్ర ప్రసాద్, స్థానచార్యుడు కపిందర్, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవి, భక్తులు పాల్గొన్నారు.

## మీతో మరో కప్ తాగాలనుకుంటున్నాను... ప్రధాని మోదీ అరకు కాఫీ ట్వీట్ పై స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు

2016లో చంద్రబాబుతో కలిసి అరకు కాఫీ తాగిన మోదీ

ఫొటోలు షేర్ చేసిన ప్రధాని

మోదీకి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు



ప్రధాని నరేంద్ర మోదీ అరకు కాఫీ గురించి ప్రస్తావిస్తూ, 2016లో చంద్రబాబుతో కలిసి అరకు కాఫీ తాగుతున్నప్పటి ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. "మా గిరిజన సోదరసోదరీమణులు ప్రేమతో, అత్యంత శ్రద్ధాసక్తులతో అరకు కాఫీని సాగు చేస్తారు. అరకు కాఫీ సుస్థిరత, గిరిజన సాధికారత, ఆవిష్కరణకు ప్రతీకగా నిలుస్తుంది. ఏపీ ప్రజల హద్దుల్లేని శక్తిసామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. 2016లో మనం అరకు కాఫీ తాగుతున్న ఫొటోలను షేర్ చేసినందుకు, అచ్చంగా ఏపీలోనే ఉత్పత్తి అవుతున్న అరకు కాఫీకి ప్రచారం కల్పిస్తున్నందుకు థాంక్యూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారూ. మీతో మరో కప్ అరకు కాఫీ తాగుతూ ఎంజాయ్ చేయాలని ఎదురుచూస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## వారెన్ బఫెట్ సంచలన నిర్ణయం.. 'ఆస్తి వీలునామా'ను సవరించిన సంపన్నుడు

మరణానంతరం తన ఆస్తి మొత్తం పిల్లలు నిర్వహిస్తున్న ట్రస్టులకే దక్కుతుందని వీలునామా

బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌కు విరాళంగా గతంలో ప్రకటన

గత వీలునామాను సవరించిన ప్రపంచ ధనికుడు



ప్రపంచ ప్రఖ్యాత ఇన్వెస్టర్, ప్రపంచ ధనికుల్లో ఒకరైన 'బెర్క్‌షైర్ హాత్‌వే' ఛైర్మన్ వారెన్ బఫెట్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతర ఆస్తి మొత్తం తన ముగ్గురు పిల్లలు కొత్తగా నిర్వహిస్తున్న ఛారిటబుల్ ట్రస్ట్‌కే చెందుతుందని ప్రకటించారు. బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌కు విరాళాలుగా అందించనున్నట్టు గతంలో రాసిన వీలునామాను ఆయన మరోసారి సవరించారు. తన మరణం తర్వాత తన సంపదకు సంబంధించిన ప్రణాళికలను మార్చుకున్నానని తెలిపారు. తన పిల్లల నైతిక విలువలు, సంపదను సముచితంగా పంపిణీ చేయగలరనే విశ్వాసంతో తాజాగా తన నిర్ణయాన్ని మార్చుకున్నానని వివరించారు. తన పిల్లలు మంచిగా పనిచేస్తారని 100 శాతం నమ్మకం కుదిరిందని అన్నారు. ఈ మేరకు 'వాల్ స్ట్రీట్ జర్నల్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. కాగా ప్రస్తుతం93 ఏళ్ల వయసున్న వారెన్ బఫెట్ ఇప్పటికే పలుమార్లు వీలునామాను మార్చారు. అయితే తను బతికున్నంత కాలం గేట్స్ అండ్ మిలిందా ఫౌండేషన్‌కు విరాళాలు అందుతూనే ఉంటాయని బఫెట్ స్పష్టం చేశారు. కాగా మరణానంతరం తన సంపదలో 99 శాతం వాటా 'బిల్ అండ్ మెలిందా గేట్స్ ఫౌండేషన్'కు విరాళంగా దక్కుతుందని గతంలో బఫెట్ ప్రకటించారు. ఇక వారెన్ బఫెట్ పిల్లలు ముగ్గురికీ ఛారిటబుల్ ట్రస్టులు ఉన్నాయి. మొత్తం నాలుగు స్వచ్ఛంద సేవా సంస్థలను నిర్వహిస్తున్నారు. సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్, షేర్‌వుడ్ ఫౌండేషన్, హెూవార్డ్ జి. బఫెట్ ఫౌండేషన్, నోవో ఫౌండేషన్ అనే పేర్లతో వీటిని నిర్వహిస్తున్నారు. కాగా బెర్క్ షైర్ హాత్‌వే కంపెనీలో 13 మిలియన్ల క్లాస్-బీ షేర్లను పిల్లల ట్రస్టులకు రాశారు. ఇక సుమారు 9.3 మిలియన్ షేర్లను బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ట్రస్ట్‌కు కేటాయించినట్టు కంపెనీ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాల కొరత.. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి

సెల్ఫ్ అసెస్ మెంట్ సర్వే నిర్వహించిన కేంద్ర ఆరోగ్య శాఖ

కేవలం 20 శాతం ఆసుపత్రుల్లోనే కనీస ప్రమాణాలు

దేశంలో 2 లక్షల పబ్లిక్ హెల్త్ ఫెసిలిటీలు



మన దేశంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం) పరిధిలో జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (సబ్ హెల్త్ సెంటర్లు).. ఇలా మొత్తంగా 2 లక్షల పబ్లిక్ హెల్త్ ఫెసిలిటీలు ఉన్నాయి. అయితే, వీటిలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్ఎస్) కు అనుగుణంగా ఉన్నవి కేవలం 20 శాతం మాత్రమేనని, మిగతా వాటిలో కనీస సదుపాయాలు లేవని తాజా సర్వే ఒకటి తేల్చింది. వీటిలో సిబ్బంది, ఎక్విప్ మెంట్, ప్రమాణాలు లేవని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన సెల్ఫ్ అసెస్ మెంట్ సర్వేలో బయటపడింది.

సర్వేలో భాగంగా ఆసుపత్రులలో సదుపాయాలు, వైద్యులు, నర్సులు, వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సర్వీసులు, ఇతర వివరాలను నమోదు చేసేందుకు ఓ డ్యాష్ బోర్డును ప్రారంభించింది. మొత్తం 2 లక్షల ఆసుపత్రులకు గానూ 40 వేల ఆసుపత్రులు ఇందులో తమ వివరాలను నమోదు చేశాయి. వాటి వివరాలను విశ్లేషించగా.. కేవలం 8,089 ఆసుపత్రులు మాత్రమే ఐపీహెచ్ఎస్ స్టాండర్డ్స్ ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలు కలిగి ఉన్నాయని తేలింది. ఇవి 80 శాతం స్కోర్ సాధించగా.. మరో 17,190 ఆసుపత్రులు 50 శాతం కంటే తక్కువగా, మిగతా 15,172 ఆసుపత్రులు 50 నుంచి 80 శాతం మధ్యలో స్కోర్ చేశాయని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## ఈ మధ్యే పుట్టిన కొత్త కొత్త దేశాలేవో తెలుసా?

అంతర్యుద్ధాలు, స్వాతంత్ర్య ఉద్యమాలతో కొత్త దేశాల ఏర్పాటు

గత 30 ఏళ్లలో పదికిపైగానే కొత్త దేశాలు

ఆఫ్రికా, యూరప్ ఖండాల్లోనే ఎక్కువ



ప్రపంచవ్యాప్తంగా అంతర్యుద్ధాలు, స్వేచ్ఛ, సమానత్వం కోరుకునే ప్రాంతాల్లో తిరుగుబాట్లతో కొత్త కొత్త దేశాలు ఏర్పడుతూ ఉన్నాయి. నిజానికి రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతి 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు పరాయి పాలన నుంచి విముక్తి పొంది కొత్త దేశాలుగా ఏర్పడ్డాయి. అనంతరం కూడా వివిధ పరిస్థితులతో కొత్త దేశాలు పుడుతున్నాయి. అందులోనూ ఆఫ్రికా, యూరప్ ఖండాల్లో ఇవి ఎక్కువగా ఉన్నాయి. అలా ఈ మధ్య పుట్టిన కొత్త దేశాలేవంటే..

సూడాన్ దేశం ఎన్నో దశాబ్దాల పాటు కొనసాగిన అంతర్యుద్ధంతో.. 2011 జులై 9న దక్షిణ సూడాన్ ఏర్పాటైంది.

సెర్బియా దేశం నుంచి 2008 ఫిబ్రవరి 17న కొసావో స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. అయితే దానికి ఇంకా ప్రపంచవ్యాప్త గుర్తింపు రావాల్సి ఉంది.

మొదట్లో సెర్బియా అండ్ మాంటెనెగ్రో యూనియన్ ఆఫ్ స్టేట్ గా ఉండేవి. 2006లో జరిగిన రెఫరెండం ద్వారా మాంటెనెగ్రో, సెర్బియా రెండూ కొత్త దేశాలుగా ఏర్పాటయ్యాయి.

ఇండోనేషియా నుంచి 2002 మే 20న ఈస్ట్ తైమూర్ స్వాతంత్ర్యం పొంది కొత్త దేశంగా ఏర్పాటైంది.

అమెరికా వలస స్థావరంగా ఉన్న పలావ్.. 1994 అక్టోబర్ 1న ప్రత్యేక దేశంగా స్వాతంత్ర్యం పొందింది.

ఇథియోపియాలో జరిగిన అంతర్యుద్ధం పర్యవసానంగా 1993 మే 24న ఎరిత్రియా కొత్త దేశంగా ఏర్పాటైంది.

చెకొస్లోవేకియా 1993 జనవరి 1న రెండు దేశాలుగా విడిపోయింది. చెక్ రిపబ్లిక్, స్లోవేకియా కొత్త దేశాలుగా ఏర్పడ్డాయి.

1991 జూన్ 25న క్రొయేషియా కూడా స్వతంత్ర దేశంగా ఏర్పడింది.

## రోహిత్ శర్మకు ప్రధాని మోదీ నుంచి ఫోన్ కాల్



తిరుగులేని ఆటతీరుతో టీ20 వరల్డ్ కప్ కైవసం చేసుకున్న టీమిండియాపై అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ రోహిత్ శర్మకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు.

"ప్రియమైన రోహిత్ శర్మ... అద్భుతమైన వ్యక్తిత్వం నీ సొంతం. నీ దూకుడు మనస్తత్వం, ధాటియైన బ్యాటింగ్, చురుకైన కెప్టెన్సీ భారత జట్టుకు కొత్త కోణాన్ని జోడించాయి. నీ టీ20 కెరీర్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇవాళ ఉదయం నీతో మాట్లాడినందుకు ఎంతో ఆనందంగా ఉంది" అంటూ రోహిత్ తో ఫోన్ లో తానేం మాట్లాడారో ప్రధాని వెల్లడించారు.

# కోహ్లీ, రోహిత్ శర్మ బాటలోనే రవీంద్ర జడేజా... టీ20 క్రికెట్ కు రిటైర్మెంట్

**17 ఏళ్ల తర్వాత టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా**

**ఇప్పటికే టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ**

**వారి బాటలోనే నేడు టీ20లకు వీడ్కోలు పలికిన జడేజా**



ఎన్నాళ్లో వేచిన విజయం నిన్న టీమిండియాకు సాకారమైంది. 17 ఏళ్ల తర్వాత ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత క్రికెట్ జట్టు విజేతగా అవతరించింది. తమ కల నెరవేరడంతో టీమిండియా సీనియర్ క్రికెటర్లు ఒక్కొక్కరుగా అంతర్జాతీయ టీ20 క్రికెట్ కు వీడ్కోలు పలుకుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20 పోటీలకు రిటైర్మెంట్ ప్రకటించగా, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా వారి బాటలోనే నడిచాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్టు నేడు ఇన్ స్టాగ్రామ్ లో ప్రకటించాడు. పూర్తిగా సంతృప్తి చెందిన హృదయంతో ఈ నిర్ణయం తీసుకున్నానని జడేజా వెల్లడించాడు. ఉరకలు వేసే అశ్వంలా దేశం కోసం ఎల్లప్పుడూ అత్యుత్తమ సేవలు అందించానని తెలిపాడు. ఇకపైనా ఇదే స్ఫూర్తితో ఇతర ఫార్మాట్లలో సేవలు అందిస్తానని జడేజా పేర్కొన్నాడు. టీ20 వరల్డ్ కప్ నెగ్గడం ద్వారా కల నెరవేరిందని, ఈ విజయం తన అంతర్జాతీయ కెరీర్ కు పరాకాష్ఠ అని అభిప్రాయపడ్డాడు. తన కెరీర్ లో ఎన్నో మధుర జ్ఞాపకాలు, ఉల్లాసభరిత క్షణాలు ఉన్నాయని, అచంచలమైన మద్దతు అందుకున్నానని, అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని జడేజా తన రిటైర్మెంట్ సందేశంలో వెల్లడించాడు. 35 ఏళ్ల జడేజా తన కెరీర్ లో ఇప్పటివరకు 74 అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లు ఆడి 515 పరుగులు, 54 వికెట్లు సాధించాడు.

# కెరీర్ కు ఇంతకంటే గొప్ప ముగింపు ఇంకేం ఉంటుంది?

**టీ20 వరల్డ్ కప్ సాధించిన టీమిండియా**

**వరల్డ్ కప్ విజయంతో టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, కోహ్లీ**

**ఇరువురికి శుభాకాంక్షలు తెలిపిన సచిన్ టెండూల్కర్**



టీ20 వరల్డ్ కప్ గెలిచిన వెంటనే టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ స్పందించారు. కెరీర్ ను ఘనంగా ముగించారని సచిన్ కొనియాడారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఉద్దేశించి తన అభిప్రాయాలను ఎక్స్ లో పంచుకున్నారు.
"రోహిత్ శర్మ... నువ్వు ప్రతిభావంతుడైన యువ ఆటగాడిగా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ గా ఎదిగేంత వరకు నీ ప్రస్థానాన్ని దగ్గర్నుంచి చూస్తూనే ఉన్నాను. నీ అచంచలమైన నిబద్ధత, ప్రత్యేకమైన నైపుణ్యం దేశానికి అత్యంత గర్వకారణంగా నిలిచాయి. నీ తిరుగులేని కెరీర్ కు టీ20 వరల్డ్ కప్ విజయంతో ముగింపు పలకడం పర్ఫెక్ట్ గా సరిపోయింది. వెల్డన్ రోహిత్!" అంటూ సచిన్ రోహిత్ శర్మను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సచిన్ అదే ట్వీట్ లో విరాట్ కోహ్లీని ఉద్దేశించి కూడా స్పందించారు. "విరాట్ కోహ్లీ... క్రికెట్ ఆటలో నిజమైన చాంపియన్ అంటే నువ్వే. ఈ టోర్నమెంట్ మొదట్లో నువ్వు కొన్ని గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నావు. కానీ, ఈ జెంటిల్మెన్ క్రీడలో నువ్వు ఎందుకు గొప్ప ఆటగాళ్లలో ఒకడిగా పేరుపొందావో గత రాత్రి నీ ఆట చూస్తే అర్థమవుతుంది. ఆరు వరల్డ్ కప్ ల్లో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి, చివరి ప్రయత్నంలో వరల్డ్ కప్ సాధించడం ఎంతటి మధురానుభూతిని కలిగిస్తుందో నాకు కూడా తెలుసు. ఇకమీదట నువ్వు టెస్టులు, వన్డేల్లో టీమిండియాకు విజయాలు అందించేందుకు పాటుపడతావని ఆశిస్తున్నాను" అంటూ సచిన్ పేర్కొన్నారు.

# అదృష్టం నన్ను ఈ విధంగా వరించింది: రాహుల్ ద్రావిడ్

**ఆటగాడిగా కెరీర్ లో ఒక్క వరల్డ్ కప్ కూడా గెలవలేకపోయిన ద్రావిడ్**

**టీమిండియా కోచ్ గా టీ20 వరల్డ్ కప్ కైవసం**

**సంతోషంతో పొంగిపోతున్న ద్రావిడ్**



రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత క్రికెట్ జట్టు టీ20 వరల్డ్ కప్ గెలిచిన అనంతరం హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ను మీడియా పలకరించింది. ఆటగాడిగా లభించని అదృష్టం తాను కోచ్ గా ఉన్నప్పుడు వరించిందని చెబుతూ సంతోషంతో ఉప్పొంగిపోయారు. "ఓ ఆటగాడిగా నేను అత్యుత్తమ ఆటతీరు కనబరిచినప్పటికీ వరల్డ్ కప్ గెలిచే అదృష్టానికి నోచుకోలేదు. ఆ తర్వాత జట్టుకు కోచ్ గా వ్యవహరించే అవకాశం తలుపుతట్టింది. నా అదృష్టం కొద్దీ ఈ కుర్రాళ్ల జట్టు నాకోసం ట్రోఫీ గెలిచింది. ఈ భావన ఎంతో గొప్పగా ఉంది. వరల్డ్ కప్ గెలిస్తే చాలు... ఇక తప్పుకుందాం అని ఎప్పుడూ లక్ష్యంగా పెట్టుకోలేదు. ఇది నా వృత్తి అనుకున్నాను. ఏదేమైనా ఇదొక అద్భుతమైన ప్రస్థానం. ఇక, వచ్చే వారం నుంచి నేను నిరుద్యోగిని... ఏమైనా అవకాశాలు ఉంటే చెప్పండి" అంటూ ద్రావిడ్ చమత్కరించారు.
టీమిండియా కోచ్ గా రాహుల్ ద్రావిడ్ కు ఈ టీ20 వరల్డ్ కప్ టోర్నీనే చివరి అసైన్ మెంట్ అని తెలిసిందే. ఈ టోర్నీతో టీమిండియా కోచ్ గా ద్రావిడ్ పదవీకాలం ముగిసింది. ద్రావిడ్ వారసుడిగా గౌతమ్ గంభీర్ కోచ్ గా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



**కత్రినా కైఫ్ సూర్య- ముద్దులు మరియు మెరుస్తున్న చిత్రాలు**

# దిశా లవ్ లవ్ లబ్ డబ్



దిశా పటానీ ఇటీవల మూడు కారణాలతో నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఒకటి తన కొత్త స్నేహితుడు అలెక్స్ ఇలిక్ తో జోరుగా షికార్లు చేస్తూ దొరికిపోయినప్పుడు... రెండోది ప్రభాస్ కల్కి చిత్రంలో నటిస్తూ నెటిజనులను కవ్వించినప్పుడు.. మూడోది అగ్గి రాజేసే ఫోటోషూట్లతో మతులు చెడగొట్టినప్పుడు.
ఇప్పుడు ఈ మూడో కారణం ఇప్పుడు మళ్లీ చర్చకు వచ్చింది. దిశా పటానీ తాజాగా ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోగ్రాఫ్ లో దిశా ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. అంతేకాదు.. దిశా ధరించిన డిజైనర్ టాప్ ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీనిని చూడగానే.. బ్లాక్ ఫ్రాక్ లో గట్సీ గా ఫోజులిచ్చింది అంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. మరోవైపు లవ్ సింబల్స్ ని పెర్ల్ తో డిజైన్ చేసి తన ఫ్రాక్ కి జోడించిన తీరు డిబేటబుల్ గా మారింది. దిశా ఈ లుక్ లో ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. మునుపటి కంటే హాట్ గా కూడా కనిపిస్తోందని ఫ్యాన్స్ కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. దిశా లవ్ లవ్ లబ్ డబ్! అంటూ ఒక అభిమాని ఈ డిజైనర్ లుక్ పై స్పందించాడు.'లోఫర్' చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది దిశాపటానీ. చాలా గ్యాప్ తర్వాత ప్రభాస్ 'కల్కి' చిత్రంలో నటించే అవకాశం అందుకుంది. ఆ సినిమా తనకు పాన్ ఇండియాలో గేమ్ ఛేంజర్ గా మారుతుందని దిశా భావిస్తోంది. ఇంతకుముందు ప్రభాస్ తో కలిసి దిశా విమాన ప్రయాణానికి సంబంధించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. ఆ ఇద్దరి స్నేహం ఎంతగానో ఆకర్షించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... దిశా పటాని చివరిగా 'ఏక్ విలన్ రిటర్న్స్'లో అర్జున్ కపూర్, జాన్ అబ్రహం, తారా సుతారియాలతో కలిసి నటించింది. తదుపరి నాగ్ అశ్విన్ యాక్షన్ డ్రామా 'కల్కి 2898-%ూణ%'లో దీపికా పదుకొనే, దుల్కర్ సల్మాన్ - అమితాబ్ బచ్చన్‌లతో కలిసి కనిపిస్తుంది. దిశా పటానీ ఇటీవలే విడుదలైన సాగర్ అంబ్రే -పుష్కర్ ఓజా యాక్షన్ డ్రామా యోధాలోను కనిపించింది.



**ప్రియమణి యొక్క అద్భుతమైన ఫ్యాషన్ ఫోటో డిలైట్**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com